* **జలియన్ వాలాబాగ్ హత్యాకాండ:-** (1919, Apr. 13)

→ Apr 13 న పంజాబ్‌లో 'బైశాఖి' ఉత్సవాలు నిర్వహించబడ్డాయి.

→ రౌలత్ చట్టానికి వ్యతిరేకంగా పంజాబ్‌లో ఉద్యమాన్ని నిర్వహించినవారు — Dr. సత్యపాల్ & Dr. సైఫుద్దీన్ కిచ్లూ.

→ ప్రభుత్వం వీరిని నిర్బంధించి ధర్మశాలకు తరలించింది.

→ 1919, Apr 13 న అమృతసర్‌లోని జలియన్ వాలాబాగ్ అను పూలతోటలో ఒక బహిరంగ సమావేశం ఏర్పాటు చేయబడింది.

→ నాటి పంజాబ్ లెఫ్టినెంట్ గవర్నర్ — మైఖేల్. O. డయ్యర్. ఆదేశానుసారం జనరల్ డయ్యర్ ప్రజలపై కాల్పులు జరిపాడు.

→ ఈ సమయంలో ప్రసంగిస్తున్న వ్యక్తి — లాలా హన్సరాజ్.

→ హత్యాకాండను విచారించడానికి ప్రభుత్వం ఏర్పాటుచేసిన న్యాయవిచారణ సంఘం — Hunter Commission.

→ హంటర్ కమిషన్ నివేదిక ప్రకారం హత్యాకాండలో మరణించిన వారి సంఖ్య — 379.

→ Michal. O. Dayyar ను కీర్తించిన లండన్ పత్రిక — The Morning post.

8/10/16 → Michal O. Dayyar ను హతమార్చినవాడు — ఉద్ధంసింగ్. [1940, March 13]

→ హతమార్చిన ప్రదేశం — Caxton Hall, london

→ ఉద్ధంసింగ్ కు గల మరో పేరు — రామ్ మహ్మద్ సింగ్ ఆజాద్.

*→ జనరల్ డయ్యర్ కుష్టువ్యాధి సోకి మరణించాడు.

*(ఆ) **ఖిలాఫత్ ఉద్యమం:-**

→ ఖలీఫా పదవిని తిరిగి పునరుద్ధరించే ఉద్యమమే ఖిలాఫత్ ఉద్యమం

→ మొదటి ప్రపంచయుద్ధానంతరం బ్రిటన్ టర్కీ సుల్తాన్ పదవిని రద్దుపరచింది. టర్కీ సుల్తాన్‌ను 'ఖలీఫా'గా లేదా తమ మతపెద్దగా మహమ్మదీయులు భావించేవారు.

*→ ఖిలాఫా ఉద్యమానికి మూలస్తంభాల వంటి వారు — Ali సోదరులు.

1. మహ్మద్ అలీ.
2. షౌకత్ అలీ.

→ 1919, dec 24 న delhi లో "All India Khilafath Conference" అను సభలో ఏర్పాటయినది.

www.osmanian.com

→ ఈ కమిటీ అధ్యక్షుడు — M.K. Gandhi

→ హిందూ – ముస్లింల ఐకమత్యం కోసం గాంధీ ఖిలాఫత్ ఉద్యమాన్ని నిర్వహించాడు.

→ ఈ ఉద్యమ సమయంలో గాంధీకి అనుచరుడైనవాడు — 1. మౌలానా అబుల్ కలాం ఆజాద్.
2. హస్రత్ మొహాని.

→ ప్రతిసంవత్సరం oct,17 న ఖిలాఫత్ దినోత్సవంగా నిర్వహించుకునేవారు.

→ సహాయ నిరాకరణ ఉద్యమానికి సమాంతరంగా ఖిలాఫత్ ఉద్యమం నిర్వహించబడింది.

→ 1923 లో టర్కీ సుల్తాన్ 'ముస్తఫా కెమల్ పాషా' టర్కీని Republic గా ప్రకటించాడు, ఈ సంఘటనతో ఖిలాఫత్ ఉద్యమం పరిసమాప్తమయ్యింది.

→ ముస్తఫా కెమల్ పాషా బిరుదు — అటాటర్క్ [Father of Turki]

→ కాన్‌స్టాంట్‌నోపిల్ ను ఇస్తాంబుల్ అని నామకరణం చేసినవాడు — Mustafa Kemal pasha.

* M.K. Gandhi :- [1869, oct 2]
↓
జన్మించిన సంవత్సరం (International day of Peace & Non-Violence)

[2007 నుండి ఐక్యరాజ్యసమితి (UNO) oct 2 ను అంతర్జాతీయ అహింసా దినోత్సవంగా నిర్వహిస్తుంది]

→ జన్మించిన ప్రదేశం - పోర్‌బందర్ [గుజరాత్]

→ గాంధీకులు అనగా — పరిమళద్రవ్యాలను అమ్మేవారు.

→ గాంధీ వైశ్య కుటుంబానికి చెందినవాడు.

→ తల్లిదండ్రులు — పుత్లీబాయి & కరంచంద్ గాంధీ.

→ గాంధీ తండ్రి పోర్‌బందర్, రాజ్‌కోట్, వాంకనేర్ సంస్థానాలలో 'దివాన్'గా పనిచేశాడు.

→ గాంధీ భార్య పేరు — కస్తూరి.

→ గాంధీ కుమారులు — 1. Harilal
2. Manilal
3. Ramdas.
4. Devadas.

→ గాంధీని ప్రభావితం చేసిన ముఖ్యగ్రంథాలు — 1. What India Can teach us?
— మాక్స్ ముల్లర్. [జర్మనీ]

→ [ఋగ్వేదాన్ని ఆంగ్లంలోకి తర్జుమాచేసినవాడు – మాక్స్‌ముల్లర్.]

→ ప్రపంచంలోని చాలా విశ్వవిద్యాలయాలలో భారతదేశ గొప్పతనాన్ని ప్రచారం చేశాడు.

→ ఆర్యులు మధ్యఆసియా ప్రాంతానికి చెందినవారని వివరించినవాడు — Max Muller.

www.osmanian.com

2. The Mother — మాక్సిమ్ గోర్కీ

— ఈ గ్రంథాన్ని 'అమ్మ' అను పేరుతో తెలుగులోకి అనువదించినవాడు — క్రొవ్విడి లింగరాజు.

— క్రొవ్విడి లింగరాజు ఆత్మకథ పేరు — సంబాలం.

→ 3. The war & peace.
→ 4. The Kingdom of God is with in you — లియో టాల్‌స్టాయ్

* గాంధీ తనను తాను అన్ని విధాల టాల్‌స్టాయ్ అనుచరుడనని చెప్పుకునేవాడు.

5. Unto the last — జాన్ రస్కిన్.

— ఈ గ్రంథాన్ని గాంధీకి బహూకరించినవాడు — S.L. పుల్లక్.

→ గాంధీ సర్వోదయ సిద్ధాంతానికి ఈ గ్రంథం ఆధారం [Unto the last]

→ ఈ గ్రంథాన్ని 'A story of Satyagrahi' పేరుతో గాంధీ తిరిగిరాశాడు.

14/10/2016

→ జైన మతస్థుడైన 'రాజాచంద్ర' తో జరిపిన చర్చల ఫలితముగా అహింసను గురించి గాంధీ తెలుసుకున్నాడు.

→ ఎవాంజెలిక్ క్రిస్టియన్ యూనియన్ అను సంస్థకు చెందిన మెయిట్‌ల్యాండ్ తో జరిపిన చర్చల ఫలితముగా క్రైస్తవ మతంలోని గొప్పతనాన్ని, ప్రేమతత్వాన్ని గాంధీ తెలుసుకున్నాడు.

→ షట్ దర్శనాలను, భగవద్గీతను అధ్యయనం చేసి హైందవ ధర్మ సిద్ధాంతాలను గూర్చి తెలుసుకున్నాడు.

→ 'సేల్' అనువదించిన ఖురానును, 'ఇర్వింగ్' రచించిన Life of the profit Mahammad గ్రంథాలను అధ్యయనం చేసి ఇస్లాం మత గొప్పతనాన్ని గూర్చి తెలుసుకున్నాడు.

→ 1888 లో గాంధీ ఇంగ్లాండుకు వెళ్ళి 'Barat law' ను అభ్యసించాడు.

→ 1891 లో న్యాయశాస్త్ర పట్టభద్రుడుగా భారత దేశానికి వచ్చి "రాజ్‌కోట్" వద్ద న్యాయవాద వృత్తిని ప్రారంభించాడు.

→ దాదా అబ్దుల్లా అను గుజరాత్ వ్యాపారి యొక్క న్యాయపరమైన వివాదాన్ని పరిష్కరించడం కోసం ఒక ఏడాది కాంట్రాక్టుపై గాంధీ దక్షిణాఫ్రికాకు వెళ్ళాడు.

*→ గాంధీ దక్షిణాఫ్రికాకు వెళ్ళిన సంవత్సరం — 1893, Apr.

→ దక్షిణాఫ్రికాలో ప్రిటోరియా నుంచి డర్బన్ వరకు జరిగిన రైలు ప్రయాణంలో అనేక అవమానాలను ఎదుర్కొన్నాడు.

*→ దక్షిణాఫ్రికాలో గాంధీ నిర్మించిన క్షేత్రాలు — 1. Phoenix క్షేత్రం — 1904

www.osmanian.com

2. Tolstroy క్షేత్రం – 1910

→ ఈ క్షేత్రాలను (Farmhouse) నిర్వహించినవాడు – C.F. ఆండ్రూస్ (దీనబంధు)

*→ దక్షిణాఫ్రికాలో గాంధీ ప్రారంభించిన పార్టీ – నేటాల్ ఇండియన్ కాంగ్రెస్, [1894, May 22]

→ దక్షిణాఫ్రికాలో గాంధీ ప్రారంభించిన పత్రిక – Indian opinion

→ సత్యాగ్రహమును గాంధీ మొదట 'దక్షిణాఫ్రికాలో' నిర్వహించి భారతీయుల జీవితాలను మెరుగుపరిచాడు

→ బోయర్స్ తిరుగుబాటులో, జూలూ తిరుగుబాటులో, మొదటిప్రపంచయుద్ధంలో గాంధీ ఆంగ్లేయులకు సహకరించాడు.

→ బోయర్స్ తిరుగుబాటులో ఆంగ్లేయులకు సహకరించడం కోసం గాంధీ ఏర్పాటుచేసిన సంస్థ – Ambulance Corps.

→ 'ప్రపంచ యోగ శ్రేయస్సు కోసం ఆంగ్లజాతి ఆవిర్భవించింది' అని గాంధీ వ్యాఖ్యానించేవాడు.

→ ఆంగ్లేయులు గాంధీకి ప్రధానం చేసిన బిరుదు – కైజర్–ఎ–హింద్ [Lion of Hindustan]

→ గాంధీ ఈ బిరుదును జలియన్ వాలాబాగ్ దుర్ఘటనకు నిరసనగా వదిలివేశాడు.

→ గాంధీ దక్షిణాఫ్రికాలో 22 సం॥ల పాటు గడిపాడు

→ 1915, Jan 9 న భారతదేశానికి తిరిగివచ్చాడు.

→ గాంధీ మొదటి రాజకీయ గురువు – గోపాలకృష్ణగోఖలే.

→ గాంధీ గుజరాత్‌లో నిర్మించిన ఆశ్రమంకు గల పేరు – సబర్మతి | సత్యాగ్రహ ఆశ్రమం.

→ గాంధీకి బాగా ఇష్టమైన పాట – వైష్ణవ జనతో.

→ ఈ పాటను రచించిన గుజరాతీ భక్తి ఉద్యమకారుడు – నారసింహమెహతా

→ 1934 లో తన సబర్మతి ఆశ్రమమును గాంధీ హరిజనులకు అప్పగించాడు.

→ 1936 లో మహారాష్ట్రలోని 'వార్థా' వద్ద సేవాగ్రామ్ అను ఆశ్రమమును గాంధీ నిర్మించాడు.

*→ సేవాగ్రామ్‌కు భూమిని విరాళంగా ఇచ్చిన ప్రముఖ పారిశ్రామిక వేత్త – జమ్నాలాల్‌బజాజ్

→ జమ్నాలాల్‌బజాజ్‌ను గాంధీ తన 5వ కుమారుడిగా పిలుచుకునేవాడు.

→ 1934 లో గాంధీ జాతీయకాంగ్రెస్‌కు రాజీనామా చేశాడు.

* గాంధీ రచించిన ముఖ్య గ్రంథాలు:-

1. The story of my experiments with truth.
– గాంధీ ఆత్మకథ

* – ఈ గ్రంథం గుజరాతీభాషలో రచించబడింది.

www.osmanian.com

→ నవజీవన్ అను గుజరాతీ పత్రికకు గాంధీ తన ఆత్మకథను సీరియల్ రూపంలో రచించేవాడు.

→ ఈ గ్రంథాన్ని ఆంగ్లంలోకి అనువదించినవాడు — మహాదేవదేశాయ్.

→ ఈ గ్రంథాన్ని 'సత్యశోధన' అను పేరుతో తెలుగులోకి అనువదించినవాడు — పోలవరపు శ్రీరాములు.

2. Satyagrahi in South Africa.

3. Economics of Khadi.

4. Hindh Swaraj.

5. The Guide to the health.

— 1942లో ఆగాఖాన్ భవంతిలో బంధీగా ఉన్న సమయంలో (లేదా) క్విట్ ఇండియా ఉద్యమ సమయంలో ఈ గ్రంథం రచించబడింది.

— ఈ గ్రంథంలో గాంధీ యొక్క ఆరోగ్య సూత్రాలు వివరించబడ్డాయి.

→ గాంధీ నిర్వహించిన పత్రికలు —

1. Harijan [సంపాదకుడు - శాస్త్రి]

2. young India

*→ గాంధీ విద్యా విధానానికి గల పేరు — Basic Education.

→ ఈ విద్యావిధానానికి గల మరోపేరు — నయీతాలీమ్.

→ Basic Education యొక్క ముఖ్యాంశం — వృత్తి విద్య. (practical Knowledge)

→ మధురైలో విద్యార్థుల సమావేశం అనంతరం గాంధీ అర్థనగ్న సన్యాసిగా మారాడు.

→ గాంధీని కొందరు వివిధ పేర్లతో సంభోదించేవారు.

1. మహాత్మ — రవీంద్రనాథ ఠాగూర్.

2. జాతిపిత — Subhash Chandra bose.

3. బాపూజీ — Jawaharlal Nehru.

4. హిందూ - ముస్లింల ఐక్యదూత — Sarojini Naidu.

5. అర్థనగ్న సన్యాసి — చర్చిల్. [Vinstint churchil]

→ గాంధీని హతమార్చిన రోజు — 1948, Jan 30.

→ గాంధీ హత్యచేయబడిన ప్రదేశం — Birla house, Delhi.

www.osmanian.com

→ గాంధీని హతమార్చిన వారు — నాథూరామ్ గాడ్సే, నారాయణ ఆప్టే.

→ గాడ్సే, ఆప్టేలను 1949, NOV 15 న అంబాలా జైలులో ఉరితీసారు.

→ స్వాతంత్ర్యానంతరం మరణశిక్షకు గురికాబడిన మొట్టమొదటి వ్యక్తులు — గాడ్సే, ఆప్టే.

→ గాంధీ హత్యకేసులో A-7 నిందితుడిగా విచారణను ఎదుర్కొన్నవాడు — V.D. సావర్కర్. (Vinayak Damodar Savarkar)

* చంపారన్ నీలిమందు ఉద్యమం - [1917]

→ భారతలో గాంధీ నిర్వహించిన తొలి సత్యాగ్రహ ఉద్యమం — చంపారన్ ఉద్యమం.

→ చంపారన్ అను ప్రాంతం బీహార్‌లోని ఒక జిల్లా ప్రాంతం.

→ చంపారన్‌లోని నీలిమందును పండించే రైతులతో యూరోపియన్ వర్తకులు కుదుర్చుకున్న ఒప్పందం — తీన్‌కథియా (3/20)

→ ఈ ఒప్పందంలో భాగంగా నీలిమందును పండించే రైతులు పెట్టుబడి కోసం యూరోపియన్ వర్తకుల నుండి ధనాన్ని స్వీకరించి తమ పంట పొలాలను యూరోపియన్ వర్తకుల చేతిలో పెట్టారు.

→ ఐరోపాలో కృత్రిమ రంగులను కనుగొనడం వల్ల నీలిమందుకు గిరాకీ తగ్గింది.

→ నీలిమందు రైతుల దుర్భర జీవితాలను, ఆర్థిక పరిస్థితులను వివరించిన గ్రంథం — నీల్ దర్పణ్.

→ ఈ గ్రంథ రచయిత — దీనబంధు మిత్ర.

→ ఆంగ్లంలోకి అనువదించినవాడు — మైఖేల్ మధుసూదన దత్తా.

→ చంపారన్‌లోని రైతుల స్థితిగతులను గురించి వివరించి ఉద్యమానికి నాయకత్వం వహించమని గాంధీని కోరిన వ్యక్తి — రాజ్ కుమార్ శుక్లా.

→ గాంధీ చంపారన్‌లో ప్రవేశించగానే జిల్లాను విడిచిపెట్టి వెళ్ళమని కలెక్టర్ ఆదేశించాడు. ఈ ఆదేశాలను గాంధీ ధిక్కరించాడు.

→ చంపారన్ ఉద్యమంలో గాంధీకి అనుచరులైనవారు —
1. బాబూ రాజేంద్రప్రసాద్ (Bihar)
2. మహాదేవ దేశాయ్.
3. J. B. కృపలానీ.
4. నరహరి పారేఖ్.

→ తీన్ కథియా పద్ధతి పరిశీలనకు ఆంగ్లేయులు నియమించిన కమీషన్ — ఫ్రాంక్ స్లై.

→ చంపారన్ ఉద్యమంలో గాంధీ సత్యాగ్రహ సిద్ధాంతమును అనుసరించడం వల్ల ఆంగ్లప్రభుత్వం దిగొచ్చింది.

→ Bihar అగ్రేరియన్ (Agrarian) బిల్ ఆమోదించడం వల్ల నీలిమందు రైతుల ఇబ్బందులు తొలగిపోయాయి.

→ ఈ బిల్ ఆమోద ఫలితంగా తీన్‌కథియా పద్ధతి రద్దు చేయబడింది.

www.osmanian.com

* అహ్మదాబాద్ మిల్లు కార్మికుల సమ్మె:- [1917, Nov]

*→ గాంధీ నిర్వహించిన మొట్టమొదటి కార్మిక ఉద్యమం — అహ్మదాబాద్ మిల్లు కార్మికుల సమ్మె

→ ఈ ప్రాంతంలోని కార్మికులకు యజమానులు ప్లేగువ్యాధి బోనస్ ఇచ్చేవారు.

→ ప్లేగువ్యాధి నిర్మూలించబడిన అనంతరం Bonus ను తొలగించారు.

→ మొదటి ప్రపంచయుద్ధ కాలంలో నిత్యావసర వస్తువుల ధరలు విపరీతంగా పెరిగి కార్మికుల జీవితాలు దుర్భరమయ్యాయి.

→ కార్మికుల పక్షాన గాంధీ ఈ ఉద్యమానికి నాయకత్వం వహించాడు.

*→ ఈ ఉద్యమంలో గాంధీ మొట్టమొదటిసారిగా 'నిరాహారదీక్షను' నిర్వహించాడు.

*→ ఈ ఉద్యమంలో గాంధీకి సహకరించినవారు — 1. అంబాలాల్ సారాభాయి.
2. అనసూయా బెన్.

*→ సబర్మతి ఆశ్రమం పునర్నిర్మాణానికి భారీ విరాళమిచ్చినవాడు — అంబాలాల్ సారాభాయి.

→ గాంధీ అనసూయా బెన్‌ను 'బెహన్|సోదరి' అని సంబోధించేవాడు.

→ గాంధీ నిరాహారదీక్షతో కార్మికులకు ప్లేగువ్యాధి బోనస్‌తో పాటు, వేతనాలు కూడ పెంచబడ్డాయి.

* ఖేడా రైతు ఉద్యమం:- [1918, Feb]

→ ఖేడా గుజరాత్‌లోని ప్రాంతం.

→ ప్రకృతి వైపరీత్యాల సమయంలో భూమిశిస్తును మినహాయించాలని నిర్వహించిన ఉద్యమం - ఖేడా.

→ ఖేడాలోని పరిస్థితులను గురించి గాంధీకి వివరించినవాడు — Mohanlal Pandya.

→ గాంధీ అధ్యక్షుడిగా ఉన్న గుజరాత్ సభ ఖేడారైతు ఉద్యమాన్ని చేపట్టింది.

→ ఈ ఉద్యమం 2 వారాల పాటు నిర్వహించబడింది.

→ ఖేడా ఉద్యమంలో గాంధీకి సహకరించినవారు — సర్దార్ వల్లభాయ్ పటేల్ &
ఇందూలాల్ యాగ్నిక్.

→ ప్రభుత్వం శిస్తు నిలిపివేయడంతో ఖేడా ఉద్యమం పరిసమాప్తమైనది.

15/10/16

* సహాయ నిరాకరణ ఉద్యమం:- [1920, Aug — 1922, Feb]

→ గాంధీ నిర్వహించిన తొలి దేశవ్యాప్త ఉద్యమం.

→ ఈ ఉద్యమాన్ని గురించి గాంధీ ప్రతిపాదించిన తీర్మానాలను 1920, dec లో జరిగిన నాగపూర్ కాంగ్రెస్ వార్షిక సమావేశం ఆమోదించింది.

www.osmanian.com

→ నాగపూర్ కాంగ్రెస్ సమావేశానికి అధ్యక్షుడు — వీరరాఘవాచారి.

*→ వీరరాఘవాచారి బిరుదు — దక్షిణ భారత దేశపు మహా మేధావి.

→ 1920, Aug 1 న తిలక్ సంస్మరణ సభతో సహాయ నిరాకరణ ఉద్యమం ప్రారంభమైనది.

→ ఈ ఉద్యమంలో గాంధీ త్రివిధ బహిష్కారాలను సూచించాడు.

1. న్యాయస్థానాలను బహిష్కరించడం.
2. బిరుదులను, పదవులను బహిష్కరించడం.
3. ఆంగ్ల విద్యాసంస్థలను, విదేశీ వస్తువులను బహిష్కరించడం.

→ గాంధీ పిలుపు మేరకు దేశంలోని ప్రముఖ న్యాయవాదులు న్యాయస్థానాలను బహిష్కరించారు.

→ న్యాయవాద వృత్తిని వదిలిన ప్రముఖ ఆంధ్రులు —
1. (T) టంగుటూరి ప్రకాశం.
2. ఉన్నవ లక్ష్మీనారాయణ
3. స్వామి గొల్లపూడి సీతారామశాస్త్రి

* న్యాయమూర్తి పదవిని వదిలిన ఆంధ్రుడు — గులాం మొహినుద్దీన్ ఖాన్

*→ గాంధీ యొక్క త్రివిధ బహిష్కారాలను వ్యతిరేకించిన వారు — చిత్తరంజన్ (C.R) దాస్, కొండ వెంకటప్పయ్య.

→ ఆంగ్ల విద్యాసంస్థలను బహిష్కరించిన విద్యార్థుల కొరకు జాతీయ విద్యాలయాలు ప్రారంభమయ్యాయి.

→ ఈ విధంగా ప్రారంభమైన మొట్టమొదటి విద్యాలయం — బెంగాల్ జాతీయ కళాశాల.

→ ఈ కళాశాలకు ప్రిన్సిపల్‌గా విధుల నిర్వర్తించినవాడు — Subhash chandra bose.

→ ఈ ఉద్యమ సమయంలో సుమారు 24 మంది ప్రభుత్వ బిరుదులను వదులుకున్నారు.

* AICC విజయవాడ సమావేశం:- (All Indian Congress Comittee) [1921, Mar 31, Apr 1]

→ ఈ సమావేశంలో గాంధీ ప్రసంగాన్ని తెలుగులోకి అనువదించినవాడు — అయ్యదేవర కాళేశ్వరరావు.

→ ఈ సమావేశపు ఆహ్వాన కమిటీ అధ్యక్షుడు — రామ శేషయ్య.

→ ఈ సమావేశంలో 'తిలక్ స్వరాజ్యనిధి' ని ఏర్పరచాలని AICC నిర్ణయించింది.

→ తిలక్ స్వరాజ్యనిధి సేకరణ లక్ష్యం — 1 cr Rupees.

→ అనతికాలంలోనే 1 cr 37 lakh Rupees సేకరించబడ్డాయి.

*→ తిలక్ స్వరాజ్యనిధికి తన యావదాస్తిని బహూకరించిన విజయవాడ మహిళ — యామిని పూర్ణతిలకం.

→ ఈమె బిరుదు — ఆంధ్ర ఆమ్రపాలి.

www.osmanian.com

→ ఈ మహాసభలో పింగళి వెంకయ్యగారు రూపొందించిన త్రివర్ణ పతాకాన్ని గాంధీ కొద్ది మార్పులతో ఆమోదించాడు, జెండా మధ్యలో చరఖాను ఉంచాలని సూచించాడు.

→ సహాయ నిరాకరణ ఉద్యమకాలం నుండి 'చరఖా' జాతీయ చిహ్నమైనది.

→ పింగళి వెంకయ్య [1878-1963] గారు జన్మించిన ప్రదేశం — పెనుమర్రు. (కృష్ణా)

→ రచించిన గ్రంథాలు — వ్యవసాయ శాస్త్రం, భారత జాతీయ పతాకం.

→ విజయవాడ సమావేశం అనంతరం ఆంధ్రదేశంలో గాంధీ పర్యటించిన ప్రాంతాలు — Kakinada, Rajahmundry, Eluru, Machilipatnam, Chirala, Nellore, Tadipatri.

→ సహాయ నిరాకరణ ఉద్యమకాలంలో వెలువడిన తెలుగు గీతాలు —

1. మాకొద్దు ఈ తెల్లదొరతనం — గరిమెళ్ళ సత్యనారాయణ
2. దండాలు దండాలు భరతమాత — (గరిమెళ్ళ సత్యనారాయణ)
3. చెయ్యెత్తి జైకొట్టు తెలుగోడా, గతమెంతో ఘనకీర్తి గలవోడా — వేములపల్లి శ్రీకృష్ణ
4. కొల్లాయి గట్టితేనేమి మా గాంధీ కోమటై పుట్టితేనేమి — బసవరాజు అప్పారావు.

→ గరిమెళ్ళ సత్యనారాయణ [1893-1952] జన్మించిన ప్రదేశం — గోనెపాడు. (శ్రీకాకుళం)

→ గరిమెళ్ళ బిరుదు — ప్రజా పాటల త్యాగయ్య.

→ గరిమెళ్ళకు ఈ బిరుదును ప్రదానం చేసినవాడు — ఆచార్య N. G. రంగ.

*** సహాయ నిరాకరణ ఉద్యమకాలములో ఆంధ్రదేశంలో జరిగిన ముఖ్య ఉద్యమాలు ***

*** చీరాల - పేరాల ఉద్యమం:-**

→ ఉద్యమ నాయకుడు — దుగ్గిరాల గోపాలకృష్ణయ్య, బిరుదు — ఆంధ్రరత్న.

→ ఇతను 1889 లో కృష్ణా జిల్లాలోని పెనుగంచిప్రోలు లో జన్మించాడు.

→ ఎడిన్‌బరో విశ్వవిద్యాలయం నుండి అర్థశాస్త్రంను అభ్యసించాడు.

*→ ఆంధ్ర విద్యా పీఠగోష్ఠి అను సంస్థను చీరాల వద్ద స్థాపించినవారు — దుగ్గిరాల.

→ మద్రాస్ ప్రెసిడెన్సీలోని 'జస్టిస్ పార్టీ' ప్రభుత్వం చీరాల, పేరాల, జాండ్రపేట, పెదరాఘవపేట లను కలిపి మున్సిపాలిటీగా ప్రకటించినది.

→ 1921 లో మున్సిపాలిటీ అధికారికంగా అమలులోకి వచ్చినది.

→ నాటి మద్రాస్ ముఖ్యమంత్రి — [illegible] రెడ్డియార్.

www.osmanian.com

→ మున్సిపాలిటీగా ప్రకటించే నాటికి చీరాల జనాభా — 15,386.

→ మున్సిపాలిటీగా ప్రకటించడం వల్ల ప్రజలపై పన్నుల భారం విపరీతంగా పెరిగిపోయింది.

→ పన్ను చెల్లించని రావూరి అలివేలు మంగమ్మ అను 90 సం॥ల వృద్ధ మహిళను ఆంగ్లేయులు అరెస్టుచేశారు.

→ జాతీయ ఉద్యమంలో అరెస్టయిన తొలి తెలుగు మహిళ — అలివేలు మంగమ్మ.

→ దుగ్గిరాల ఏర్పాటుచేసిన దళం — రామదండు.

→ 1921, Apr 25న చీరాలప్రజలు అటవీ ప్రాంతంలో నూతన గృహాలను నిర్మించుకున్నారు.

→ ఈ గృహ సముదాయానికి 'శ్రీరామనగర్' అని నామకరణం చేశారు.

→ శ్రీరామనగర్ గ్రామం సుమారు 11 నెలలపాటు సాగింది.

→ అటవీ ప్రాంతంలో గృహాలను నిర్మించుకున్నందుకు శ్రీరామనగర్‌లోని ప్రతి ఇంటిపై 1025 రూ॥ జరిమానాను ప్రభుత్వం విధించింది.

→ దుగ్గిరాల గోపాలకృష్ణయ్య బరంపురం వద్ద నిర్బంధించబడ్డాడు.

→ చీరాల ఉద్యమాన్ని గురించి గాంధీ తన Young India పత్రికలో వ్యాసాలను రచించాడు.

→ 1938 లో మద్రాస్ కాంగ్రెస్ మంత్రి బెజవాడ గోపాలరెడ్డి చీరాల మున్సిపాలిటీని రద్దుపరిచాడు.

→ చీరాల ఉద్యమంపై రచించబడిన గ్రంథాలు —

1. చీరాల - పేరాల వనవాసం. — పసుపాటి నారాయణశాస్త్రి
2. చీరాల విప్లవ పరివర్తనం — కొండూరి ఆంజనేయులు.

* పల్నాడు పుల్లరి సత్యాగ్రహం :-

→ పుల్లరి పన్ను అనగా — పశువుల మేతపై వేసే పన్ను

→ ఈ ఉద్యమం జరిగిన ప్రదేశాలు — మాచర్ల, వెల్దుర్తి, శిరిగిరిపాడు, రెంటచింతల, నడిపాలెం, మించాలపాడు, జూలకల్లు.

→ ఈ ఉద్యమానికి నాయకులు — 1. కన్నెగంటి హనుమంతు.
2. ఉన్నవ లక్ష్మీనారాయణ.
3. వేదాంతం నరసింహాచార్యులు.

→ హనుమంతు 'మించాలపాడు' గ్రామపెద్ద.

→ పోలీసుల కాల్పులలో హనుమంతు మరణించాడు.

www.osmanian.com

→ హనుమంతు జీవిత చరిత్రను రచించినవారు — అయ్యదేవర కాళేశ్వరరావు.

→ పల్నాడు ఉద్యమాన్ని అణచివేయడానికి ప్రయత్నించిన నాటి గుంటూరు కలెక్టర్ – రూథర్ఫర్డ్.

* పెదనందిపాడు పన్నుల సత్యాగ్రహం:-

→ ఈ ఉద్యమం కాంగ్రెస్ అధ్వర్యంలో జరగలేదు.

→ పెదనందిపాడు ప్రాంతం గుంటూరు జిల్లాలో కలదు.

→ ఉద్యమ నాయకుడు — పర్వతనేని వీరయ్య చౌదరి [బిరుదు – ఆంధ్రశివాజీ]

→ ఇతను ఏర్పాటు చేసిన దళం — శాంతిసేన.

→ పర్వతనేని గ్రామపన్ను వసూలుచేసే అధికారులను రాజీనామా చేయించి పన్నుల నిరాకరణ ఉద్యమాన్ని గొప్పగా నిర్వహించాడు.

→ ఈ ఉద్యమంలో పర్వతనేనికి సహాయపడినవారు — 1. కొండా వెంకటప్పయ్య.
2. స్వామి సీతారాం.

→ ఈ ఉద్యమాన్ని పరిశీలించడం కోసం ఆంధ్ర కాంగ్రెస్ కమిటీ నియమించిన సభ్యులు —
1. T. ప్రకాశం.
2. కాశీనాథుని నాగేశ్వరరావు.
3. దండు నారాయణరాజు.

Sardar Vallabhay patel.

→ బార్డోలి ఉద్యమ ఫలితాలు వచ్చేంతవరకు పెదనందిపాడు ఉద్యమాన్ని తాత్కాలికంగా నిలిపివేయమని గాంధీ ఆదేశించాడు.

→ గాంధీ ఆదేశముతో ఈ ఉద్యమం నిలిపివేయబడింది.

*→ "పెదనందిపాడు ఉద్యమం బ్రిటిష్ సామ్రాజ్య పునాదులను కదిలించిన ఉద్యమం." — వెల్లింగ్టన్.

16/10/16

* మోప్లా ఉద్యమం:-

→ సహాయ నిరాకరణ ఉద్యమ కాలంలో కేరళలో జరిగిన ఉద్యమం — మోప్లా ఉద్యమం.

→ ఈ ఉద్యమ నాయకులు — 1. అలీ ముదలియార్.
2. కలైగ్నార్.
3. కున్ మహ్మద్ హాజి.

*→ మోప్లాలు అనగా — కేరళలో భూమిలేని పేద ముస్లిం రైతులు.

→ జెన్మీలు అనగా — కేరళలో భూస్వాములైన హిందువులు.

→ ప్రారంభకాలంలో ఈ ఉద్యమం శాంతియుతంగా నిర్వహించబడింది. మోప్లాలు పన్నుల నిరాకరణ ఉద్యమాన్ని నిర్వహించారు.

www.osmanian.com

→ ఉద్యమం చివరినాటికి హింసాత్మకంగా మారింది.

→ మోప్లాలు జమీన్దారులపై మత పరమైన దాడులు నిర్వహించారు.

→ మోప్లా ఉద్యమం మతవర్గంగా మారడం వల్ల గాంధీ తనమద్దతును ఉపసంహరించుకున్నాడు.

## * చౌరీ – చౌరా సంఘటన:– [1922, Feb 5]

→ చౌరీ - చౌరా అను గ్రామం ఉత్తరప్రదేశ్‌లో గోరఖ్‌పూర్ జిల్లాలో కలదు.

→ ఈ ప్రాంతంలోని ఉద్యమకారులు 22 మంది పోలీసులను సజీవముగా దహించారు.

→ చౌరా – చౌరి సంఘటనతో సహాయ నిరాకరణ ఉద్యమం నిలిపివేయబడినది.

*→ 1922, Feb 12 న బార్డోలిలో సమావేశమైన AICC సహాయ నిరాకరణ ఉద్యమాన్ని నిలిపివేయాలని తీర్మానించింది.

*→ సహాయ నిరాకరణ ఉద్యమం నిలిపివేయడం జాతీయ విపత్తు అని వ్యాఖ్యానించినవాడు – S.C. Bose.

## * స్వరాజ్ పార్టీ:— [1923, Jan 1]

→ ఈ పార్టీ పూర్తి పేరు — ఖిలాఫత్ కాంగ్రెస్ స్వరాజ్ పార్టీ.

→ ఈ పార్టీ తొలి అధ్యక్షుడు – చిత్తరంజన్‌దాస్ [దేశబంధు]

→ తొలి కార్యదర్శి — మోతీలాల్ నెహ్రూ.

→ స్వరాజ్ పార్టీవారు శాసనసభలలో ప్రవేశించి ప్రజల ఇబ్బందులను ప్రభుత్వానికి వివరించి ప్రభుత్వాన్ని ఇరుకున పెట్టాలని భావించేవారు.

→ 1923 లో జరిగిన ఎన్నికలలో 101 స్థానములకు గాను 42 స్థానాలలో స్వరాజ్‌పార్టీ గెలుపొందింది.

→ స్వరాజ్‌పార్టీ సంపూర్ణ ఆధిపత్యాన్ని కనబరచిన ప్రాంతాలు — 1. Bengal
2. Bombay.

→ స్వరాజ్ పార్టీకి చెందిన విఠల్ భాయ్ పటేల్ కేంద్రశాసనసభకు స్పీకర్‌గా ఎన్నికయ్యాడు.

*→ కేంద్ర శాసనసభకు స్పీకర్‌గా ఎన్నికయిన తొలి భారతీయుడు — Vital Bhai patel.

→ స్వరాజ్‌పార్టీకి చెందిన ముఖ్యనాయకులు క్రింది ప్రాంతాలలో పదవులను స్వీకరించారు.

1. కలకత్తాకు మొదటి Mayor — C.R. Das.
2. కలకత్తా chief administrator – S.C. Bose
3. అలహాబాద్ మున్సిపాలిటీ అధ్యక్షుడు —M.Nehru

*→ ఆంధ్ర స్వరాజ్ పార్టీ అధ్యక్షుడు — O.V. రామదాసు పంతులు.

→ మొదటి కార్యదర్శి — ఉన్నవ లక్ష్మీనారాయణ.

www.osmanian.com

→ ఆంధ్ర స్వరాజ్ పార్టీ మద్రాస్ ప్రెసిడెన్సీలో జరిగిన ఎన్నికలలో అద్భుత విజయాలు సాధించింది.

→ 1925, June లో C.R. Das హఠాత్తుగా మరణించాడు.

→ C.R. Das మరణంతో M.Nehru స్వరాజ్ పార్టీని కాంగ్రెస్ పార్టీలో విలీనం చేశాడు.

## * రంపా విప్లవం * [1922, Jan to 1924, May]
(మన్యం తిరుగుబాటు)

→ రంపా విప్లవ నాయకుడు — అల్లూరి సీతారామరాజు.

→ అల్లూరి జీవిత చరిత్రను రచించినవాడు — ఎర్రమల్లి నరసింహారావు.

→ అల్లూరి ఉద్యమంపై విస్తృత పరిశోధన చేసిన A.U. చంద్రకాంత్ — J. మంగమ్మ.

→ అల్లూరి జన్మించిన సంవత్సరం — 1897, ప్రదేశం — పశ్చిమగోదావరి జిల్లా మొగల్లు.
[విశాఖపట్నం పాండ్రంకి]

→ తల్లిదండ్రులు — నారాయణమ్మ, అల్లూరి వెంకట రామరాజు.

→ అల్లూరి యుక్తవయస్సులో సన్యాసమును స్వీకరించి కాశీ, హరిద్వార్, బ్రహ్మకపాలం మొదలైన ప్రాంతాలలో పర్యటించాడు.

→ తిరిగి దక్షిణ భారతదేశానికి చేరుకుని రంపచోడవరంకు సమీపంలో కృష్ణదేవిపేట వద్ద తాండవ నదీతీరంలో 'శ్రీరామవిజయనగరం' అను గ్రామాన్ని నిర్మించుకొనెను.

→ తాంత్రిక విద్యను, మూలికా వైద్యాన్ని, జ్యోతిష్యాన్ని గిరిజనులకు అల్లూరి నేర్పించేవాడు.

→ ఏజెన్సీ ప్రాంతంలో గిరిజనులపై అకృత్యాలు చేస్తున్న అటవీ అధికారి — బాస్టియన్

→ రోడ్డు కాంట్రాక్టరు — సంతానం పిళ్లై.

→ బాస్టియన్ దారుణాలను సహించలేని గిరిజనులు అల్లూరి నాయకత్వంలో తిరుగుబాటు చేశారు.

* అల్లూరి దళంలోని ముఖ్య సభ్యులు:-

1. గాం గంటందొర.
2. గాం మల్లుదొర.
3. అగ్గిరాజు / పెంచల సత్యనారాయణరాజు.
4. ఎండుపడాలు.
5. వీరయ్యదొర.

→ అల్లూరి అనుచరుల యూనిఫాం — ఎరుపు రంగు షర్టు, నిక్కరు.

*→ 1922, Aug 22న అల్లూరి తొలిదాడి చింతపల్లి పోలీస్ స్టేషన్ పై జరిగింది. పోలీస్ స్టేషన్ లోని ఆయుధాలను అల్లూరి దళసభ్యులు తస్కరించారు.

www.osmanian.com

→ Aug 23 న కృష్ణదేవిపేట P.S.పై, Aug 24 న రాజవొమ్మంగి P.S.పై అల్లూరి దళసభ్యులు దాడిచేసారు.

→ అల్లూరి దళానికి, ఆంగ్ల సైనికులకు మధ్య మొట్టమొదటిసారిగా ముఖాముఖి యుద్ధం జరిగిన ప్రదేశం — పంజేరి ఘాట్ [1922, Sep 3]

→ పంజేరి ఘాట్ ఘటనలో మరణించిన ఆంగ్ల సైన్యాధికారులు — 1. స్కాట్ కవర్డ్
2. హైటర్.

* పెద్దగడ్డపాలెం సంఘటన:- [1922, Dec 6]

→ Inspector John నాయకత్వంలోని మలబార్ తీర దళం అల్లూరిని ఓడించింది.

→ అల్లూరి తొలి ఓటమిగా పెద్దగడ్డపాలెం సంఘటనను చరిత్రకారులు గుర్తిస్తారు.

→ అల్లూరి P.S. లపై దాడి గురించి ముందస్తు సమాచారమిచ్చే పద్ధతి — మిరపకాయ టపా.

→ అల్లూరి తిరుగుబాటును అణచివేయడం కోసం ఆంగ్లేయులు ఉపయోగించిన ప్రత్యేక దళం — Assam Rifles

→ అల్లూరి తిరుగుబాటును అణచివేయడం కోసం ప్రత్యేక కమీషనర్‌గా నియమించబడినవాడు — రూథర్‌ఫర్డ్.

→ 1923, Sep 17 న నడింపల్లి వద్ద 'గాం మల్లుదొర' ఆంగ్లేయులకు పట్టుబడ్డాడు.

→ 1924, May 7 న అల్లూరిని బంధించిన ఆంగ్లాధికారి — కంచు మీనన్.

→ అల్లూరిని హతమార్చినవాడు — మేజర్ గూడాల్.

→ 1924, May 7 న అల్లూరి చంపబడిన ప్రదేశం — చింతలపూడి.

→ 1924, May 8 న కృష్ణదేవిపేట వద్ద అల్లూరి సమాధిచేయబడ్డాడు.

*→ అల్లూరి మరణానంతరం విప్లవాన్ని కొనసాగించినవాడు — గాం గంటందొర.

→ 1924, June 6 న గంటందొర మరణించాడు. గంటందొర మరణంతో 'రంపావిప్లవం' పరిసమాప్తమయినది.

→ అల్లూరిని గురించి, రంపా విప్లవాన్ని గురించి గాంధీ తన Young India పత్రికలో రాసాడు.

→ 1937 లో గాం మల్లుదొర విడుదలచేయబడ్డాడు.

→ 1952 లో జరిగిన మొదటి సార్వత్రిక ఎన్నికలలో విశాఖపట్నం లోక్‌సభ సభ్యుడిగా గాం మల్లుదొర ఎంపికయ్యాడు.

→ అగ్గిరాజు మద్రాసు శాసనసభ్యుడిగా ఎన్నికయ్యాడు.

www.osmanian.com

* సైమన్ కమీషన్ బహిష్కరణ ఉద్యమం: [1928]

*→ సైమన్ కమీషన్ అసలు పేరు — Indian Statutory Commission

→ సైమన్ కమీషన్ ఏర్పాటు చేయబడిన తేది — 1927, NOV 28.

→ ఈ కమీషన్‌ను నియమించిన Eng. ప్రధాని — స్టాన్లీ బాల్డ్విన్.

→ నాటి భారత వ్యవహారాల రాజ్య కార్యదర్శి — లార్డ్ బర్కెన్‌హెడ్.

→ నాటి భారత దేశ వైస్రాయ్ — Lord ఇర్విన్.

→ ఈ కమీషన్ అధ్యక్షుడు — సర్ జాన్ సైమన్.

→ ఈ కమీషన్‌లో సభ్యుల సంఖ్య — 6.

*→ సైమన్ కమీషన్ 1919 చట్టం పునః సమీక్షించడానికి నియమించబడినది.

→ 1919 చట్టాన్ని నిరంతరం పర్యవేక్షించడానికి ఏర్పాటు చేయబడిన కమిటీ — అలెగ్జాండర్ మడ్డీమన్ కమిటీ

→ మడ్డీమన్ కమిటీని రద్దు పరచి సైమన్ కమీషన్‌ను ఏర్పాటు చేసారు.

→ సైమన్ కమీషన్‌లో ఒక్క భారతీయునికి / ఏ భారతీయునికి సభ్యత్వం లేదు.

→ సైమన్ కమీషన్‌ను నియమించేనాటికి Eng. పార్లమెంటులో సభ్యులైన భారతీయులు —

1. Lord S.P. Sinha — ఎగువ / Lord's సభలో సభ్యుడు.
2. సక్లత్‌వాలా — కామన్స్ సభలో సభ్యుడు.

→ 1927, dec లో M.A. Ansari అధ్యక్షతన మద్రాస్‌లో సమావేశమైన జాతీయ కాంగ్రెస్ సైమన్ కమీషన్‌ను బహిష్కరించాలని తీర్మానించినది.

→ సైమన్ కమీషన్ భారత్‌లో / బొంబాయిలో అడుగుపెట్టిన రోజు — 1928, feb 3.

→ ఈ రోజున 'సైమన్ గోబ్యాక్' అను నినాదం దేశవ్యాప్తంగా మారుమోగింది.

→ Bombay లో సైమన్ కమీషన్ బహిష్కరణ ఉద్యమానికి నాయకత్వం వహించినవాడు.
— Jawaharlal Nehru.

→ lahore లో నాయకత్వం వహించినవాడు — Lala lajapathi rai.

→ luknow లో నాయకుడు(లు) — Jawaharlal Nehru, Govinda Vallaba panth.

→ Madras లో నాయకుడు(లు) — టంగుటూరి ప్రకాశం పంతులు, కొండా వెంకటప్పయ్య, కాశీనాథుని నాగేశ్వరరావు. [దేశోద్ధారక]

www.osmanian.com

→ Madras లో ఉద్యమకారులపై పోలీసులు కాల్పులు జరిపారు.

→ ఈ కాల్పులలో మరణించిన ఆంధ్రుడు — పార్థసారధి.

→ ఈ ఉద్యమంలో టంగుటూరికి లభించిన బిరుదు — ఆంధ్రకేసరి.

→ ఆంధ్రదేశంలో సైమన్ కమీషన్ పర్యటించిన ప్రాంతాలు — 1. Guntur
2. Ongole.

→ సైమన్ కమీషన్ సభ్యులు విజయవాడ రైల్వేస్టేషన్‌లో నిలిచి ఉన్నప్పుడు వారికి సైమన్‌గోబ్యాక్ అని రాసిఉంచిన లేఖ అందినది.

→ ఈ లేఖను పంపించిన నాటి విజయవాడ మున్సిపల్ చైర్మన్ — అయ్యదేవర కాళేశ్వరరావు.

→ సైమన్ కమీషన్ కు సహకరించిన పార్టీలు —

1. AIML – All Indian Muslim league
2. Punjab Unionist party.
3. Justice Party.
4. Indian liberal federation.
[Surendranath Benarji – founder]

* సైమన్ కమీషన్ సిఫారసులు/సూచనలు :-

1. రాష్ట్రాలలోని ద్వంద్వ ప్రభుత్వ విధానాన్ని రద్దుపరచాలి.
2. రాష్ట్రాలపై కేంద్ర జోక్యముండరాదు.
3. మహమ్మదీయులకు, సిక్కు మతస్థులకు, Anglo Indians కు, దళితులకు మరిన్ని నియోజకవర్గాలను మంజూరు చేయాలి.

*→ సైమన్ కమీషన్ నివేదిక ఆధారంగా భారతదేశంలో ఏర్పడిన రాష్ట్రాలు — Sindhu
Orissa.

* నెహ్రూ రిపోర్టు/రాజ్యాంగం :- [1928]

→ అందరికీ ఆమోదయోగ్యమైన రాజ్యాంగాన్ని తయారుచేసుకోమని కాంగ్రెస్ కు సవాల్ విసిరినవాడు.
[నాటి భారత వ్యవహారాల రాజ్యకార్యదర్శి] → — Lord బర్కెన్‌హెడ్.

→ ఈ సవాలును కాంగ్రెస్ స్వీకరించి మోతీలాల్ నెహ్రూ అధ్యక్షతన ఒక రిపోర్టు తయారుచేయించింది.

www.osmanian.com

→ Nehru report ను వైస్రాయ్ lord ఇర్విన్ అంగీకరించలేదు.

→ Nehru report కు పోటీగా మహ్మద్ అలీ జిన్నా 14 సూత్రాలను తయారుచేశాడు.

→ జిన్నా 14 సూత్రాలను ఇర్విన్ అంగీకరించలేదు.

→ 1929, oct లో Eng. ఎన్నికలలో Conservative party ఓడిపోయినది.

→ Ramse Macdonald అధ్యక్షతన గల లేబర్ పార్టీ విజయం సాధించినది.

* లాహోర్ కాంగ్రెస్ సమావేశం:- [1929, dec]

→ ఈ సమావేశానికి అధ్యక్షుడు — Jawaharlal Nehru.

→ సమావేశపు తీర్మానాలు :—

1. పూర్ణ స్వరాజ్య తీర్మానమును అంతిమంగా ఆమోదించారు.
   * ఈ తీర్మానమును ప్రవేశపెట్టిన ఆంధ్రుడు — బులుసు సాంబమూర్తి.
2. ప్రతి సంవత్సరం Jan 26 న పూర్ణ స్వరాజ్య దినోత్సవంగా జరుపుకోవాలి.
3. రౌండ్ టేబుల్ సమావేశాలను బహిష్కరించాలి.
4. ద్వితీయ జాతీయస్థాయి ఉద్యమాన్ని నిర్వహించడానికి గాంధీకి సర్వాధికారాలివ్వాలి.

→ 1929, Dec 31 న 'రావి' నది తీరంలో లాహోర్‌లో జవహర్‌లాల్ నెహ్రూ త్రివర్ణ పతాకాన్ని ఎగురవేశాడు

* శాసన ఉల్లంఘన ఉద్యమం:- (civil disobedience Movement)

ఉప్పుసత్యాగ్రహం:-

→ ఈ ఉద్యమాన్ని నిర్వహించడానికి గాంధీకి స్ఫూర్తినిచ్చిన గ్రంథం — Essay on Civil Disobedience.

→ గ్రంథరచయిత — థోరో.

→ 11 డిమాండ్లతో కూడిన ఒక పత్రాన్ని గాంధీ ఇర్విన్ పరిశీలన కోసం పంపించాడు.

→ గాంధీ 11 డిమాండ్లను ఇర్విన్ అంగీకరించకపోవడం వల్ల శాసన ఉల్లంఘన ఉద్యమం ప్రారంభమైనది.

→ ఈ ఉద్యమంలో ఉప్పు చట్టాలను ఉల్లంఘించడానికి గాంధీ నిర్ణయించాడు.

* దండియాత్ర:-

→ ఉప్పు చట్టాలను ఉల్లంఘించడానికి గాంధీ తన సబర్మతి ఆశ్రమం నుండి దండి అను తీరగ్రామం వరకు యాత్రను నిర్వహించాడు.

→ సబర్మతి — దండి మధ్యగల దూరం — 385 Km.

www.osmanian.com

→ దండి యాత్రలో పాల్గొన్నవారి సంఖ్య — 78.

→ దండి యాత్రలో పాల్గొన్న ఏకైక ఆంధ్రుడు — యర్నేని సుబ్రమణ్యం.

→ దండియాత్రను నెపోలియన్ చేసిన కారన్ యాత్రతో పోల్చినవాడు — S.C. Bose.

→ దండి యాత్ర ప్రారంభమైన తేది — 1930, March 12 [12/3/0]

→ దండి యాత్ర ముగిసిన తేది — 1930, Apr 5.

→ 1930, Apr 6 న గాంధీ ఉప్పు చట్టాలను ఉల్లంఘించి ఉద్యమాన్ని ప్రారంభించాడు.

→ ఆంధ్ర శాసనోల్లంఘన ఉద్యమానికి సర్వాధికారిగా | Dictator గా గాంధీచే నియమించబడిన వ్యక్తి — దేశభక్త కొండా వెంకటప్పయ్య.

→ తమిళనాడులో ఉద్యమాన్ని నిర్వహించినవాడు — Rajaji

→ Rajaji తిరుచురాపల్లి నుండి వేదారణ్యం వరకు యాత్రను నిర్వహించాడు.

→ కేరళలో ఉద్యమనాయకుడు — కేలప్పన్.

→ మణిపూర్ లో ఉద్యమనాయకురాలు — రాణీగైడిన్లు.

→ వాయువ్య భారతదేశంలో ఉప్పు సత్యాగ్రహాన్ని నిర్వహించినవాడు — ఖాన్ అబ్దుల్ గఫర్ ఖాన్.
[బిరుదు — సరిహద్దు గాంధీ]

→ ఇతను స్థాపించిన దళం — ఖుదాయి ఖిద్మత్ గార్స్.
(Servants of the gods)

→ ఈ దళానికి గల మరో పేరు — Red shirts Army (ఎర్ర చొక్కాల దళం)

→ ఈ దళంలో సుమారు 80,000 మంది సభ్యులు కలరు.

*→ ఇతను నిర్వహించిన పత్రిక — పఖ్తూన్.

→ భారతరత్న పొందిన తొలి విదేశీయుడు — Khan Abdul Gafar Khan [1987]

→ శాసన ఉల్లంఘన ఉద్యమ ప్రత్యేక లక్షణం — స్త్రీలు అధిక సంఖ్యలో పాల్గొనడం.

→ ఆంధ్రదేశంలో కంభంపాటి మాణిక్యాంబ 6 నెలల పసిబిడ్డతో ఈ ఉద్యమంలో జైలుకెళ్ళింది.

→ మచిలీపట్నం వద్ద ఉద్యమాన్ని నిర్వహించినవారు —

1. అయ్యదేవర కాళేశ్వరరావు.
2. పట్టాభి సీతారామయ్య.
3. ముట్నూరి కృష్ణారావు
4. ఉన్నవ లక్ష్మీనారాయణ

[illegible]

www.osmanian.com

→ విశాఖపట్నంలో ఉద్యమాన్ని నిర్వహించినవాడు — తెన్నేటి విశ్వనాథం.

→ పశ్చిమగోదావరి జిల్లాలోని మట్టపాలెం వద్ద ఉద్యమాన్ని నిర్వహించిన వారు —

— దండు సత్యనారాయణ రాజు

— దండు నారాయణ రావు

— ఆత్మకూరు గోవిందాచార్యులు

→ తూర్పు గోదావరి జిల్లాలోని చొల్లంగి వద్ద ఉద్యమాన్ని నిర్వహించినవారు —

1. బులుసు సాంబమూర్తి.
2. వెన్నేటి సత్యనారాయణ

→ తూర్పుగోదావరిలోని సీతానగర ఆశ్రమంలో ఉద్యమాన్ని నిర్వహించినవారు — బ్రహ్మజోస్యుల సుబ్రహ్మణ్యం.

→ గుంటూరులో ఉద్యమ నిర్వాహకులు — 1. కొండా వెంకటప్పయ్య.
2. శరణు రామస్వామి చౌదరి.

→ నెల్లూరులోని మైపాడు వద్ద ఉద్యమాన్ని నిర్వహించినవారు — 1. బావన్న శేషారెడ్డి.
2. ఓరుగంటి వెంకటసుబ్బయ్య.
3. గద్దె రంగయ్య నాయుడు.

*→ రాయలసీమలో ఉద్యమాన్ని నిర్వహించినవాడు — కల్లూరి సుబ్బారావు [రాయలసీమ పిత]

→ ప్రకాశంలో ఉద్యమాన్ని నిర్వహించిన వారు — ప్రకాశం పంతులు.

→ ఉప్పు సత్యాగ్రహ ఉద్యమ సమయంలో ఆంధ్రదేశంలో రచించబడిన గీతాలు —

1. వీరగంధము తెచ్చినారము వీరుడెవ్వడో తెలుపుడీ — త్రిపురనేని రామస్వామి చౌదరి.
2. పన్నెండు దేశాలు పండుతున్నా గాని పట్టెడన్నం లోపమండీ, ఉప్పు ముట్టుకుంటే దోషమండీ — గరిమెళ్ల సత్యనారాయణ.
3. కల్లు తాగబోకు, కడుపు మాడ్చుకోబోకు — గరిమెళ్ల.
4. ఉప్పోయమ్మ ఉప్పు | ఉప్పుపాట — గరికపాటి మల్లావధాని.

17/10/16

→ ఉప్పు సత్యాగ్రహ సమయంలో ఆంగ్లప్రభుత్వం నిషేధించిన తెలుగు గ్రంథాలు.

1. భారత స్వరాజ్య యుద్ధము. — మాదిగంటి జగన్నాథశాస్త్రి.
2. పూర్ణ స్వాతంత్ర్యం — వెంకట శర్మ.
3. నవయుగ గాంధీ విజయం — దామరాజు పుండరీకాక్షులు.
4. దరిద్ర నారాయణీయం — కృష్ణా జిల్లా కాంగ్రెస్ — [illegible]

www.osmanian.com

## * శాసనోల్లంఘన ఉద్యమ కాలంలో ఆంధ్ర దేశంలో జరిగిన ముఖ్య సంఘటనలు *

* వాడపల్లి కొట్లాటలు:-

→ రాజోలు తాలూకాలోని చిన్నవాడపల్లిలో వెంకటేశ్వర స్వామి కళ్యాణం సందర్భముగా గ్రామస్థులకు, పోలీసులకు మధ్య కొట్లాటలు జరిగాయి.

→ ఈ కొట్లాటలకు కారణమైన పోలీసు అధికారి — ఉప్ప సుబ్బారావు.

→ ఉప్ప సుబ్బారావు, ముస్తఫా అలీ మొదలైన పోలీసు అధికారులు ఖుబసు సాంబమూర్తిపై లాఠీఛార్జీ చేసారు.

* కాకినాడ బాంబుకేసు:- [1931]

→ ఉత్తర భారతదేశంలోని తీవ్రవాదుల ప్రేరణతో 'భారత ఉజ్జీవన సమ్మేళనం' అను తీవ్రవాద సంస్థను స్థాపించినవాడు — ప్రతివాది భయంకరాచారి.

→ ఈయన 'చారిత్' ఎం పేరుతో కాకినాడలో ఒక పత్రమును నెలకొల్పి అందులో బాంబులను తయారుచేశేవాడు.

*→ సీతానగర ఆశ్రమ నివాసి అయిన బ్రహ్మజోష్యుల సుబ్రహ్మణ్యం మరణమునకు కారకుడైన పోలీసు అధికారి — ముస్తఫా అలీ.

→ ప్రతివాది భయంకరాచారి ముస్తఫా అలీని చంపడానికి ప్రయత్నించి విఫలమయ్యాడు.

→ ప్రతివాది భయంకరాచారిపై, చారిత్ ఎం పత్రముపై ప్రభుత్వం నమోదు చేసిన కేసు — కాకినాడ బాంబు కేసు.

→ ఈయన మహారాష్ట్ర ప్రాంతానికి పారిపోతూ కాజీపేట రైల్వేస్టేషన్లో పట్టుబడ్డాడు.

→ ప్రతివాది భయంకరాచారిని అండమాన్‌కు తరలించారు.

### * రౌండ్ టేబుల్ / అఖిలపక్ష సమావేశాలు *

→ సైమన్ కమీషన్ సమర్పించిన నివేదికను చర్చించడానికి రౌండ్ టేబుల్ సమావేశాలు ఏర్పాటుచేయబడ్డాయి.

→ సమావేశాలు నిర్వహించిన ప్రదేశం — జేమ్స్ ప్యాలెస్ (London)

→ సమావేశాలను అధికారికంగా ప్రారంభించినవారు - V జార్జ్ (Eng. చక్రవర్తి)

→ ఈ సమావేశాలకు అధ్యక్షత వహించినవాడు — Ramse Meekdonald (Eng. P.M — labour party)

* మొదటి రౌండ్ టేబుల్ సమావేశం:- [12, NOV 1930 — 19, Jan 1931]

→ ఈ సమావేశానికి హాజరైన సభ్యుల సంఖ్య — 89

www.osmanian.com

→ వీరిలో 57 మంది బ్రిటిష్ India కు చెందినవారు.
16 మంది స్వదేశ సంస్థానాలకి చెందినవారు.
16 మంది లండన్‌లో వివిధ పార్టీలకు చెందినవారు.

→ అణగారిన వర్గాల తరపునుండి హాజరైనవాడు — Dr. B.R. Ambedkar

→ ముస్లింలీగ్ తరుపునుండి హాజరైనవారు — 1. మహ్మద్ అలీ జిన్నా
2. ఆగాఖాన్.
3. A.K. ఫజల్‌హక్.

→ హిందూ మహాసభనుండి హాజరైనవారు — 1. M.R. జయకర్
2. B.S. ముంజే.

→ liberal party తరపునుండి హాజరైనవారు — 1. తేజ్ బహదూర్ సప్రూ
2. శ్రీనివాస శాస్త్రి.
3. C.Y. చింతామణి.

→ Hyd. స్వదేశ సంస్థానం నుండి హాజరైనవాడు — దివాన్ అక్బర్ హైదరీ.

→ Kashmir స్వదేశ సంస్థానం నుండి హాజరైన వాడు — మహారాజా హరిసింగ్.

→ సిక్కు మహాసభనుండి హాజరైనవాడు - సర్దార్ ఉజ్జల్ సింగ్.

* I రౌండ్ టేబుల్ సమావేశమును కాంగ్రెస్ పార్టీ బహిష్కరించింది.

→ కాంగ్రెస్ సమావేశాలలో పాల్గొనక పోవడం వల్ల రాజ్యాంగ సంస్కరణలపై ఎలాంటి పరిష్కారం లభించలేదు.

→ 'Ramleela without Rama' అని వ్యాఖ్యానించినవాడు — Ramse Mcdonald.

* గాంధీ - ఇర్విన్ ఒడంబడిక:- / ఢిల్లీ ఒప్పందం:- [1931, Mar 5]

→ 2 వ రౌండ్ టేబుల్ సమావేశానికి కాంగ్రెస్ హాజరయ్యేట్లు చూడాలని మెక్‌డొనాల్డ్ వైస్రాయ్ ఇర్విన్‌ను ఆదేశించాడు.

→ కాంగ్రెస్ ప్రతినిధిగా గాంధీ చర్చలకు హాజరయ్యాడు.

* ఒక వైస్రాయ్ కాంగ్రెస్‌ను చర్చలకు ఆహ్వానించడం ఇదే తొలిసారి.

→ గాంధీ - ఇర్విన్‌లకు మధ్య మధ్యవర్తులుగా వ్యవహరించినవారు — 1. శ్రీనివాసశాస్త్రి.
2. తేజ్ బహదూర్ సప్రూ
3. M.R. జయకర్.

→ ఈ ఒడంబడిక ప్రకారం —

www.osmanian.com

1. ఉద్యమ కాలంలో జప్తుచేసిన నాయకుల ఆస్తులను తిరిగివ్వడానికి, రాజకీయ ఖైదీలను విడుదల చేయడానికి ఇర్విన్ అంగీకరించాడు.

2. శాసనోల్లంఘన ఉద్యమం తాత్కాలికంగా నిలిపివేసి 2 వ రౌండ్ టేబుల్ సమావేశానికి హాజరు కావడానికి గాంధీ అంగీకరించాడు.

3. 1931 లో పటేల్ అధ్యక్షతన జరిగిన INC సమావేశములో గాంధీ - ఇర్విన్ ఒడంబడిక ఆమోదించబడింది.

* రెండవ రౌండ్ టేబుల్ సమావేశం :- [1931 Sep – 1931, Dec]

→ కాంగ్రెస్ ఏకైక ప్రతినిధిగా గాంధీ హాజరయ్యాడు.

→ వ్యక్తిగత హోదాలో సరోజినీ నాయుడు సమావేశాలకు హాజరై గాంధీకి సహకరించింది.

→ ప్రత్యేక దళిత నియోజక వర్గాల విషయంలో | కమ్యూనల్ అవార్డుకు వ్యతిరేకంగా గాంధీ ఈ సమావేశాలు బహిష్కరించాడు.

→ 1932, Jan 4 న భారతదేశానికి తిరిగొచ్చిన గాంధీ శాసనోల్లంఘన ఉద్యమాన్ని పునః ప్రారంభించాడు

→ నాటి వైస్రాయ్ లార్డ్ వెల్లింగ్టన్ ఉద్యమాన్ని కఠినంగా అణచివేశాడు.

→ ఉప్పు చట్టాలను ఉల్లంఘించినందుకు ప్రభుత్వం గాంధీని నిర్బంధించి పూనాలోని ఎర్రవాడ జైలుకు బంధీగా తరలించారు.

→ కమ్యూనల్ అవార్డు :- [1932, Aug 16]

→ బ్రిటన్ ప్రధానమంత్రి రామ్సే మెక్‌డొనాల్డ్ కమ్యూనల్ అవార్డును ప్రకటించాడు.

→ కమ్యూనల్ అవార్డుగా — దళితులకు ప్రత్యేక నియోజక వర్గాల మంజూరుచేయడం.

*→ ఈ అవార్డు ప్రకారం దళితులకు కేటాయించిన ప్రత్యేక నియోజక వర్గాల సంఖ్య – 71

→ కమ్యూనల్ అవార్డుకు వ్యతిరేకంగా గాంధీ పూనాలోని ఎర్రవాడ జైలులో నిరాహారదీక్షను ప్రారంభించాడు.

→ పూనా ఒప్పందం :- [1932, Sep 25]

→ ఈ ఒప్పందం గాంధీ, అంబేద్కర్‌ల మధ్య జరిగింది.

→ గాంధీ, అంబేద్కర్‌ల మధ్య మధ్యవర్తిత్వం వహించినవారు — బాబూ రాజేంద్రప్రసాద్
రాజాజీ
మదనమోహన మాలవ్య.

→ పూనా ఒప్పందం ప్రకారం ప్రత్యేక దళిత నియోజక వర్గాలు 71 నుండి 148 కి పెంచబడ్డాయి.

www.osmanian.com

* మూడవ రౌండ్ టేబుల్ సమావేశం:- [1932 NOV – 1932, dec]

→ ఈ సమావేశంలో పూనా ఒప్పందం ఆమోదించబడినది.

→ ఈ సమావేశాన్ని కాంగ్రెస్ బహిష్కరించింది.

→ మూడు రౌండ్ టేబుల్ సమావేశాలకు హాజరైనవారు – Dr. B.R. Ambedkar [ప్రైవేట Indian]
Mahmed Ali Zinna

*→ 1933, May 18న అధికారికంగా శాసనోల్లంఘన ఉద్యమం నిలిపివేయబడినది.

* సామ్యవాద భావజాలం:-

→ సామ్యవాద భావాలకు లోనైనవారు — 1. జయప్రకాశ్ నారాయణ్
2. అచ్యుత పట్వర్ధన్.
3. అరుణ ఆసఫ్ అలీ
4. ఆసఫ్ అలీ
5. అశోక్ మెహతా
6. మీనూ మసాని.

→ 1934, oct 21–22 లలో బొంబాయిలో అఖిల భారత సోషలిస్టు పార్టీ మహాసభలు నిర్వహించబడ్డాయి.

→ ఈ సభలకు అధ్యక్షత వహించినవాడు — స్వామి సంపూర్ణానంద.

* భారత ప్రభుత్వ చట్టం – 1935:-

→ రౌండ్ టేబుల్ సమావేశాలలో తీసుకున్న నిర్ణయానుసారం ఈ చట్టం రూపొందించబడినది.

→ ఈ చట్టం 1937, April నుండి అమలులోకి వచ్చినది.

→ ఈ చట్టం అమలుపరచబడినప్పుడు వైస్రాయ్ — లార్డ్ లిన్ లిత్‌గో.

→ ఈ చట్టం ద్వారా కేంద్రంలో అఖిల భారత సమాఖ్య వ్యవస్థ ఏర్పడినది.

*→ రాష్ట్రాలలో ద్వంద్వ పాలన రద్దుపరచబడి స్వయం పాలన అందించబడింది.

→ 6 రాష్ట్రాలలో ద్విసభా విధానం, 5 రాష్ట్రాలలో ఏకసభా విధానం ఏర్పాటు చేయబడినది.

*→ ఈ చట్టం ప్రకారం భారతదేశం నుండి బర్మాను వేరుపరిచారు.

www.osmanian.com